విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్

మాట్లాడుతున్న సీనియర్ జడ్జి మంజుల, పక్కన జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్

నకిరేకల్, నవంబర్ 8 : విద్యార్థిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్, జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్ అన్నారు. న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవా కమిటీ నకిరేకల్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని ఎస్ఎల్బీసీ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాలలో శుక్రవారం లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగితే లీగల్ సర్వీసును ఆశ్రయించాలన్నారు. అనంతరం వాహన చట్టాలు, హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య, సీనియర్ న్యాయవాదులు బి. ప్రకాశ్‌రావు, కొండ యాదగిరి, అక్కెనపల్లి వీరస్వామి, డి. సోమయ్య, వంగూరి వెంకన్న, పులి పాపయ్య, వి. నర్సిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి పాల్గొన్నారు.

పద్మానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డీఈఓ తనిఖీ

విద్యార్థితో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని పద్మానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం డీఈఓ భిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలో బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులను స్వయంగా గణితం అంశాలపై ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. అనంతరం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే-2024 మాక్ టెస్ట్ నిర్వహణను పరిశీలించారు. నూతనంగా డీఎస్సీ-2024 ద్వారా పాఠశాల చేరి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవ్వా దమనేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు శ్రీలత, నీరజ, నరేశ్, కావ్య, శ్రీలత, రాంబాబు తదితరులున్నారు.

జగిత్యాల వాసికి ఎంజీయూ కెమిస్ట్రీ డాక్టరేట్

సాయి మధుకర్

రామగిరి,. నవంబర్ 8 : జిగిత్యాల జిల్లా వాసి ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుడిగా పనిచేస్తున్న సాయి మధుకర్‌కు ఎంజీయూలో డాక్టరేట్ అందచేశారు. ఎంజీయూ సైన్స్ కళాశాలలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, హాస్టల్స్ డైరెక్టర్ దోమల రమేశ్ పర్యవేక్షణలో 'సింథసిస్ బయోలాజికల్ యాక్టివిటీ అండ్ డాకింగ్ స్టడీ ఆఫ్ ఆక్సాడయోజోలిల్ థయోఫిన్ అండ్ అరైల్, థయడైజోలిల్ ఆరైల్ డెరివెటివ్స్' అనే అంశంపై పరిశోన చేసి గ్రంథం సమర్పించడంతో ఆయనకు పీహెచ్‌డీ అందజేశారు. దోమల రమేశ్ పర్యవేక్షణలో సాయిమధుకర్‌కు నాలుగో రీసెర్చ్ స్కాలర్‌గా పీహెచ్‌డీ అందజేడంతో వర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి అభినందనలు తెలిపారు.

డిండి ప్రాజెక్టులో దూకి బ్యాంకు మేనేజన్ ఆత్మహత్య

సయ్యద్‌పాషా

డిండి, నవంబర్ 8 : డిండి ప్రాజెక్టులో దూకి సహకార బ్యాంకు మేనేజర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండల కేంద్రంలోని జిల్లా సహకార బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్‌పాషా(48) శుక్రవారం బ్యాంకులో విధులకు హాజరై మధ్యాహ్నం 1:15గంటల సమయంలో డిండిలో ఉన్న తన సొదరి ఇంటికి వెళ్తానని బ్యాంకులోని సిబ్బందికి చెప్పి బయల్దేరాడు. మధ్యాహ్నం బ్యాంకు విధులకు రాకపోవడంతో బ్యాంకు సిబ్బంది వెతుకగా ప్రాజెక్టులో మృత దేహం గుర్తించారు. పదిరోజుల క్రితం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా కర్నూలు వెళ్లగా కనిపించడం లేదని కుటుంబ సభ్యులు డిండి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మతి స్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఈ విధంగా ప్రవర్తిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని సోదరుడు సయ్యద్ అలీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

నేటి నుంచి బోడంగిపర్తి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

చండూరు, నవంబర్ 8 : మండలంలోని బోడంగిపర్తిలో పద్మావతి అలివేలుమంగా సమేత వేంకటేశ్వర స్వామి 21వ బ్రహ్మోత్సవాలు ఈ నెల 9 నుంచి 11 వరకు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని మంచికంటి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ తెలిపారు.

ది నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి.
నల్లగొండ, బ్రాంచి: కొండమల్లెపల్లి

స్థిరాస్తి (వ్యవసాయ భూములు) బహిరంగ వేలము ప్రకటన

తెలంగాణ సహకార సంఘముల రూల్-52ఇ ప్రకారము

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! ది.నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. కొండమల్లెపల్లి బ్రాంచి కొండమల్లెపల్లి మండలము నుండి దీర్ఘకాలిక అప్పులు పొందిఅట్టి అప్పు బాపతు వాయిదా మీరిన చెల్లించని కిస్తులు రాబట్టుకొనుటకు ఈ క్రింది బాకీదారులకు సంబంధించిన సంఘంనకు తాకట్టు పెట్టబడిన స్థిరాస్తి (భూమి) బహిరంగ వేం ద్వారా విక్రయించబడును. వేలము వేయబడు భూముల వివరములు, తేది మరియు ప్రదేశము ఈ క్రింద తెలుపబడినది. వేలములో వ్యక్తులకు వేలము నియమ నిబంధనలకుకట్టుబడి వేలములో పాల్గొనవచ్చును.

క్ర.సం	బకాయిదారుని పేరు మరియు తండ్రి పేరు	సర్వే నెంబర్	విస్తీర్ణం ఎ॥గు॥	భూమి ఉన్న గ్రామము	వేలము తేది/ సమయం	వేలము వేయు ప్రదేశం
1	ఏల్గురి సంధ్య, భర్త గోపి రెడ్డి, గ్రా॥ భీమనపల్లి EP No.482/2022	314/అ/2 295/ఈ/2	2.32 2.20	భీమనపల్లి	తేది: 13-11-2024 ఉ॥11-00 గంటలకు	గ్రామ పంచాయితి గ్రా & మం॥ గుడిపల్లి
		Total	5.12			
2	అంతటి జానయ్య, తండ్రి రామయ్య గ్రా॥ భీమనపల్లి EP No.291/2023	313/అ1 313/అ2/2	1.32 0.19	భీమనపల్లి	తేది: 13-11-2024 మ॥12-00 గంటలకు	గ్రామ పంచాయితి గ్రా & మం॥ గుడిపల్లి
		Total	2.11			

వేలము నియమ నిబంధనలు

1. వేలము వేయబడు భూములు బ్యాంకు వారికి తాకట్టు పెట్టబడినందున జప్త చేయబడి వేలము వేయబడుచున్నది.
2. వేలములో పాల్గొను వ్యక్తి వేలమునకు ముందుగా రూ॥25,000/- (అక్షరాల రూపాయలు ఇరువది ఐదువేలు) డిపాజిట్ (ఇ.ఎం.డి) సేల్ ఆఫీసర్ వద్ద డిపాజిట్ చేసి వేలములో పాల్గొనవచ్చును.
3. వేలము సరైన ధర వచ్చినట్లు భావించిన వేలము అత్యధిక పాటదారుని పేరున వేలము ఖరారు చేయబడును.
4. అత్యధిక పాటదారు వేలము విలువ 15% వేలము ముగిసిన వెంటనే చెల్లించవలయును. మిగతా 85% మరియు స్టాంపు డ్యూటీ ఫొంరేజి చార్జీలను కూడా వేలము తేది నుండి (15) దినములలోగా పూర్తిగా చెల్లించవలయును. లేనిచో చెల్లించిన సొమ్ము తిరిగి ఇవ్వబడదు. జప్త చేసుకోబడును.
5. ఎట్టి పరిస్థితిలో కూడా (15) దినములకు మించి సమయం ఇవ్వబడదు.
6. వేలములో ఒక వ్యక్తికి మించి పాల్గొనదలచినచో అట్టి వ్యక్తులు ఉమ్మడిగా వేలములో పాల్గొనుచున్నట్లు అందరి తరపునొక వ్యక్తికి అధికారమిస్తూ అఫిడవిట్ ఇవ్వవలయును. అట్టి అఫిడవిట్ రూ॥50/-ఆ స్టాంపు పేపరుపై ఇవ్వాలి.
7. వేలములో పాల్గొను వ్యక్తులు వేలము నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నట్లు వేలమునకు ముందు నిర్ణీత ఫారంలో అంగీకారం ఇవ్వవలయును.
8. వేలములో పాల్గొను వ్యక్తులు ప్రకటించబడిన భూములను స్వయముగా సందర్శించి, తృప్తిపడి అన్ని విషయములు తెలుసుకొని వేలములో పాల్గొనునట్లుగా భావించబడును.
9. సదరు భూములకు రహదారుల విషయములో ఏ విధమైన హామీలు బ్యాంకు తరుపున ఉండవు. స్థానికంగా ఉన్న వనరులే అంతిమం.
10. కొనుగోలుదారుడు పూర్తి డబ్బు చెల్లించి భూమి హర్పిడి చేసుకొను వరకు అట్టి భూమిపై ఏ విధమైన హక్కు ఉండదు.
11. వేలము వేయబడు భూమి విషయములో ఏ విధమైన అభ్యంతరములు వచ్చినను అవి పరిష్కరించు ఉత్తర్వులు జారీ చేసిన పిదప వేలము ఖరారు చేయబడును.
12. వేలము వేయబడు భూములు ఏక మొత్తముగా గాని విడివిడిగా గాని విక్రయించుటకు సేల్ ఆఫీసర్‌కు పూర్తిఅధికారం కలదు. ఎట్టి కారణములు చూపకుండగా వేలము వాయిదా వేయుటకు గాని రద్దు చేయుటకు గాని అధికారం కలదు. (DR/OSD, N.D.C.C. Bank Ltd. Nalgonda ఉత్తర్వుల ప్రకారం).
13. ఇతర వివరములకుసేల్ ఆఫీసర్ గారిని గాని, డివ్యూటీ రిజిస్ట్రార్/ఓ.ఎస్.డి. గారిని గాని సంప్రదించవచ్చును.

సేల్ ఆఫీసర్
యస్.డి.సి.సి. బ్యాంకు లి. నల్లగొండ
బ్రాంచి: కొండమల్లెపల్లి

స్థలం: కొండమల్లెపల్లి
తేది: 08-11-2024

Sales office: 9949500540, Manager Phone No.9542445360, Supervisor No.9703898298

ఎక్కడికక్కడ నిర్బంధాలు.. అరెస్టులు

- సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటారని పోలీస్‌స్టేషన్‌లకు బీఆర్ఎస్ నేతల తరలింపు

కట్టంగూర్ : వలిగొండ మండలం సంగెం వద్ద మూసీ పరీవాహక ప్రాంతంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో బీఆర్ఎస్ కట్టంగూర్ మండల నాయకులను పోలీసులు మందుస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, చౌగోని జనార్దన్, అంతటి శ్రీను, పులకరం లింగస్వామి, నల్లమాద సైదులు, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, మంగదుడ్ల వెంకన్న, పెద్ది బాలనర్సయ్యగౌడ్, రెడ్డిపల్లి మనోహర్, పనస సైదులు, మేకల రమేశ్, మల్లెబోయిన కృష్ణ, అంతటి వెంకన్న, శ్రీను, మల్లేశ్, నోముల వెంకటేశ్వర్లు, ఉత్తరయ్య, వనం దుర్గయ్య తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అరెస్ట్

మునుగోడు : సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో పెద్దకాపర్తి వద్ద నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అరెస్ట్ చేసి మునుగోడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తనను అరెస్ట్ చేయడంపై పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ ప్రజాస్వామయం అంటే ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఈద శరత్‌బాబు,యడవల్లి సురేశ్, ఐతగోని విజయ్‌కుమార్, బండారు శ్రీను తదితరులు ఉన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ మండల, పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పెండెం సదానందం, మాజీ ఎంపీటీసీలు రాచకొండ వెంకన్న, యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్ పల్లె విజయ్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ నడికుడి వెంకటేశ్వర్లు, రావిరాల మల్లయ్య, సతీష్, శంకర్ ఉన్నారు.

నార్కట్‌పల్లి : మండల రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ యానాల అశోక్ రెడ్డిమ, బీఆర్ఎస్ నాయకులకు ముందస్తు అరెస్టు చేయడంతో శుక్రవారం స్టేషన్ ఎదుట నిరసన చేశారు.

నకిరేకల్ : పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల : అరెస్టును నిరసిస్తూ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

శాలిగౌరారం : అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

కేతేపల్లి : అరెస్ట్‌పై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

తిప్పర్తి :పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల : చిట్యాల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందుస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జిట్ట బొందయ్య, మెండె లక్ష్మయ్య, రుద్రవరం యాదయ్య, కోనేటి ఎల్లయ్య, అశోక్, పోకల రాములు, శ్రీశైలం యాదవ్, బల్గూరి సైదులు, గణేశ్, ఇస్తారి, శంకరయ్య, శ్రీశైలం ఉన్నారు.

శాలిగౌరారం : మండలంలోని పలు గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. శాలిగౌరారం ఎస్ఐ సైదులు నేతృత్వంలో చిత్తలూర్, మాదారం కలాన్, తుడిమిడి, గురజాల, మనిమద్దె, వంగమర్తి, ఊట్కూర్, అడ్లూర్ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు సీఎం పాదయాత్రను అడ్డుకోకుండా ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో దాసరి వెంకన్న, కుంభం రమేశ్, చెలకాని కొమరయ్య, రాచకొండ గణేశ్, వేముల లింగయ్య, బోడ నర్సయ్య, బాకి వెంకటయ్య, తీగల వెంకన్న, అనంతుల సత్యనారాయణ, మహేశ్వరం వెంకన్న ఉన్నారు.

కేతేపల్లి : మండలంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ ప్లకార్డులతో స్టేషన్ ముందు నిరసన తెలిపారు. అరెస్టు అయిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు కె.ప్రదీప్‌రెడ్డి, చల్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బి.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బంటు మహేందర్, ఎం.విజయరాణి, బచ్చు జానకీరాములు, కె.సైదులుగౌడ్, జి.వేణుమాధవరెడ్డి, కె.శ్రవణ్‌కుమార్, తండు రాములుగౌడ్, గోపాల్‌గౌడ్, షేక్ యూసుఫ్, వెంకటేశ్, సైదులు ఉన్నారు.

అడ్డుకుంటారనే భయంతోనే అరెస్టులు : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్రను అడ్డుకుంటారనే భయంతో తమను ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లిలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూసీ పరీవాహక ప్రాంతమైన సంగెం వద్ద పాదయాత్ర చేయడం సరైంది కాదని, మూసీ బాధితుల వద్దకు వచ్చి చేయాలని స్పష్టం చేశారు. కేవలం రూ.1.50 వేల కోట్ల కోసమే పాదయాత్ర చేస్తున్నావు తప్ప ప్రజలకు చేసేదేమి లేదన్నారు. మాజీ మండల రైతుబంధు సమితి కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం : మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ) : సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు అప్రజాస్వామికమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డిని అరెస్ట్ చేయడం సరికాదని తెలిపారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాప పరిహార యాత్ర చేసినా కాంగ్రెస్ పాపం పోదని అన్నారు.

కాంగ్రెస్ కట్రలను ప్రజల్లో ఎండగట్టాలి

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ : ఆరు గ్యారెంటీలు అమలు చేతగాక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ప్రజల్లో ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీ పాదయాత్ర నేపథ్యంలో హైదరాబాద్‌లో హౌస్ అరెస్టయిన కూసుకుంట్లను శుక్రవారం మండల బీఆర్ఎస్ నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల వారితో మాట్లాడుతూ అరెస్ట్‌లు, నిర్బంధాలు కొత్త కాదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇలాంటివి ఎన్నో చూశామని తెలిపారు. కూసుకుంట్లను కలిసిన వారిలో రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బాలం నర్సింహ, నాయకులు మాకం చంద్రశేఖర్, అంగోతు హరిప్రసాద్ ఉన్నారు.

పుట్టిన రోజున అక్రమ అరెస్టులతో పైశాచిక ఆనందం పొందిన సీఎం

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నీలగిరి : సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా శుక్రవారం నల్లగొండ టూటౌన్ పోలీసులు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. నల్లగొండ టూటౌన్ సీఐ డానియల్ కుమార్, ఎస్ఐ రావుల నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఇంటిని ఉదయం మోహరించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో సీఎం రేవంత్‌రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన ప్రజాగ్రహానికి శాంతి జరుగదని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, ఐతగోని యాదయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, విక్రంరెడ్డి, శంకర్ తదితరులు ఉన్నారు.

పాతకేసులో తండు సైదులును జైలుకు పంపిన పోలీసులు

తండు సైదులు గౌడ్‌ను జిల్లా జైలుకు తరలిస్తున్న పోలీసులు

తిప్పర్తి : మండలంలోని బీఆర్ఎస్ నాయకులను సీఎం పర్యటనను అడ్డుకోకుండా ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ జడ్పీటీసీ తండుసైదులు గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బత్తిని పురుషోత్తం, మైనం నాగయ్య, నాయకులు కందుల లక్ష్మయ్య, వనపర్తి నాగేశ్వర్‌రావు, గుండెబోయిన రాంచంద్రు, గుర్రం వెంకట్ రెడ్డి, మార్కండేయ, కొమ్ము గిరి, కిన్నెర రఘు, పల్లె కృష్ణ ఉన్నారు.

అరెస్ట్ వారెంట్ ఉందని..

అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులను సొంత పూచీకత్తుగా విడుదల చేశారు. కానీ తండు సైదులుగౌడ్‌ను మాత్రం వదలలేదు. పాత కేసు విషయమై కోర్టుకు వరుసగా హాజరు కాక పోవడంతో కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిందని, ఈ మేరకు నల్లగొండ జిల్లా జైలుకు తరలించారని ఎస్ఐ సాయిప్రశాంత్ తెలిపారు.

పక్కా వ్యూహంతోనే అరెస్ట్

నీలగిరి : తిప్పర్తి పోలీసుల అత్యుత్సాహం చూపారు. పక్కా వ్యూహంతో తండు సైదులు గౌడ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రెండో శనివారం, అదివారం కోర్టు సెలవు దినాలు కావడం, సీఎం పర్యటన కలిసి రావడంతో బెయిల్‌కు అవకాశం లేకుండా చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే మధ్యాహ్నం వరకు సైదులును స్టేషన్‌లో ఉంచి ఆ తర్వాత రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు చెప్పడంతో అప్పటికే కోర్టులో వారెంట్ రీకాల్ చేసేందుకు లాయర్లు కోర్టుకు వెళ్లినా అక్కడ పోలీసులు అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు ఫిటిషన్ తీసుకోలేదు. దీంతో చేసేది లేక సైదులుగౌడ్‌ను నల్లగొండలోని జిల్లా జైలుకు తరలించారు తిప్పర్తి పోలీసులు. ఈసందర్భంగా తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కావాలని బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తున్నారన్నారు. నల్లగొండలో పెద్దధఎత్తున బీసీ గర్జన పెడుతానని చెప్పడంతో జీర్ణించుకోలేని అధికార పార్టీ నాయకులు ఈకుట్రలకు తెరలేపారని చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, బీసీ నేత పందుల సైదులుగౌడ్ ఉన్నారు.

కోర్టు వాయిదాలకు హాజరుకానందుకే తండు సైదులు రిమాండ్ : డీఎస్పీ శివరాంరెడ్డి

నీలగిరి : కోర్టు వాయిదాలకు హాజరుకాకపోవడం వల్ల తండు సైదులుగౌడ్‌ను జిల్లా స్పెషల్ మొబైల్ కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రేగట్టే నవీన్‌రెడ్డి అనే వ్యక్తుల మధ్య భూతగాదాలల్లో పిస్టల్ చేత బెదిరించినట్లు సైదులు గౌడ్‌పై గతంలో కేసు నమోదు అయినట్లు తెలిపారు.

దర్వేశిపురంలో వేలం పాట వాయిదా

నల్లగొండ సిటీ నవంబరు 50 : దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద వివిధ వస్తు విక్రయాలకు శుక్రవారం టెండర్లు నిర్వహించగా ఎవరూ ముందుకు రాలేదు. దాంతో వాయిదా వేసినట్లు దేవాలయ ఈఓ జయరాం తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను రిపేర్ చేస్తుండగా హెల్పర్ మృతి

మోదుగు వెంకట్‌రెడ్డి(ఫైల్)

వేములపల్లి, నవంబర్ 8 : ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తుండగా హెల్పర్ మృతిచెందిన సంఘటన మండలంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వ్యవసాయ భూమిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక సమస్య ఏర్పడింది. అదే గ్రామానికి చెందిన ప్రైవేట్ గ్రామీణ హెల్పర్ మోదుగు వెంకట్‌రెడ్డి (45) మరమ్మతు చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సమీపంలో అదే లైన్‌పై మరొక రైతు అక్రమ కనెక్షన్ ద్వారా విద్యుత్ సరఫరా చేయడం వల్ల రివర్స్ కరెంట్ సప్లయ్ కావడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. మృతునికి ఇద్దరు కూతుళ్లు, భార్య ఉన్నారు. కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

'ప్రజల దృష్టి మళ్లించడానికే కాంగ్రెస్ పాదయాత్ర'

శాలిగౌరారం, నవంబర్ 8 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగతో తొక్కి ప్రజల దృష్టి మళ్లించడానికే కాంగ్రెస్ కపట నాటకం ఆడుతుందని బీజేపీ మండలాధ్యక్షుడు జమ్ము రమేశ్ విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్లు, రైతు బంధు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తానని హామీ ఇచ్చి నేటికీ ఇవ్వకుండా మభ్యపెడుతున్నారన్నారు. వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం లేదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

హ్యాండ్ బాల్ జిల్లా జట్టు కెప్టెన్‌లుగా మంగళ పల్లి విద్యార్థులు

నకిరేకల్, నవంబర్ 8 : ఈ నెల 5న జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 19 బాల బాలికల హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపికలో పాల్గొన్న మంగళపల్లి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలబాలికల హ్యాండ్‌బాల్ జట్టు కెప్టెన్‌లుగా, జట్టు సభ్యులుగా ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ర వీరారెడ్డి, పాఠశాల వ్యామాయ ఉపాధ్యాయుడు చైతన్య కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ -19 హ్యాండ్‌బాల్ జిల్లా జట్టుకు కెప్టెన్‌గా దో